


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం ,
నవంబరు 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

- "మత్స్యకారుల ఆదాయవృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం
- రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం
- 100% సబ్సిడీతో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీ ప్రణాళిక
- నాణ్యమైన చేప పిల్లల సరఫరాపై అధికారులకు మంత్రి సూచనలు
- "అలవి వలల వినియోగం నిషేధం" అని మత్స్యకారులకు హెచ్చరిక

# ఢిల్లీ పేలుడు ఉగ్రకృత్యమే

**ఎర్రకోట పేలుడు ఘటనను కేంద్ర మంత్రివర్గం ఉగ్రదాడిగా ప్రకటించింది**

- ప్రధాని నేతృత్వంలో అత్యవసర భద్రతా సమీక్షలు కొనసాగుతున్నాయి
- దర్యాప్తు వేగవంతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తీర్మానం



# ఇదేనా బంగారు తెలంగాణ?



**రెండు ప్రభుత్వాల పాలనలో మార్పు లేదు: కవిత**

- నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు లేవని విమర్శ..
- 20% తేమ ఉన్న పత్తిని కొనాలని డిమాండ్
- నల్గొండలో తన ఫ్లెక్సీల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం..
- జాగృతి నేతలతో పెట్టుకోవద్దని ప్రత్యర్థులకు హెచ్చరిక

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు

- మిగతా 2వ పేజీలో



కాళేశ్వరం కమిషన్‌పై విచారణ...

# జనవరికి వాయిదా

- కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని పిటిషన్
- పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్
- ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు
- కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3వారాల సమయం


కాళేశ్వరం కమిషన్‌పై విచారణ...

# జనవరికి వాయిదా





- కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని పిటిషన్
- పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్
- ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు
- కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3వారాల సమయం




ఆ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి

# నష్టపోతున్నారు

- ఈ విషయంలో చేసిన తప్పుకు క్షమించండి: ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు ప్రకాశ్ రాజ్
- 2016లో తాను ప్రమోట్ చేశానని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నానని వెల్లడి
- తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పుతప్పే అన్న ప్రకాశ్ రాజ్

నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై

# భారీ జరిమానాలు

**మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు**

- ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించే వాహనాలపై కఠిన చర్యలు
- రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు
- ఓవర్‌లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా చర్యలు
- రాష్ట్రస్థాయిలో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు నిర్ణయం
- రోడ్ సేఫ్టీ మంత్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచన
- మహిళా ఆటోలకు అనుమతుల జారీపై ప్రభుత్వం సానుకూలం

హైదరాబాద్, నవంబర్ 12:రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులు నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వాహనదారులపై భారీ జరిమానాలు విధించాలి. ఓవర్‌లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి," అని మంత్రి స్పష్టం చేశారు. బుధవారం ఆయన రవాణా శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,

- మిగతా 2వ పేజీలో



# సీఎంతో ఎలాంటి విభేదాలు లేవు

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్**

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై ధీమా వ్యక్తం
- బీఆర్ఎస్ నేతల ఆరోపణలు ఓటమి భయమేనని వ్యాఖ్య
- స్థానిక ఎన్నికలు హైకోర్టు మార్గదర్శకాల ప్రకారమే
- బీసీలకు 42% రిజర్వేషన్లు చేయడంలో బీజేపీ అడ్డంకి
- మంత్రివర్గ విస్తరణ సీఎం, అధిష్టానం పరిధిలోనే..



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ఓటమి భయంతో చేస్తున్నవేనని మండిపడ్డారు. "ప్రజల మధ్య కాంగ్రెస్‌పై స్పష్టమైన సానుకూల వాతావరణం ఉంది. తెలంగాణలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే రానుంది" అని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహిస్తాం. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను చట్టబద్ధం చేయాలనుకున్నాం, కానీ కేంద్రంలోని బీజేపీ ప్రతి అడుగులోనూ ఆటంకాలు సృష్టిస్తోంది" అని అన్నారు. మంత్రి పదవి విషయంపై స్పందిస్తూ, "క్యాబినెట్ విస్తరణ సీఎం, పార్టీ అధిష్టానం నిర్ణయిస్తారు. నేను పార్టీ ఆర్గనైజేషన్ నుంచి

- మిగతా 2వ పేజీలో



నాగార్జున కుటుంబంపై వ్యాఖ్యలకు

# కొండా సురేఖ పశ్చాత్తాపం

# ఢిల్లీ పేలుడు ఉగ్రకృత్యమే

పూర్తి స్థాయి సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చింది. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రధాని మోదీతోపాటు హెూంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గం ఉగ్రదాడిని దేశ భద్రతపై చేసిన ఘోర దుశ్చర్యగా పేర్కొంది. దాడికి పాల్పడిన దుండగులు, వారికి మద్దతునిచ్చిన నెట్‌వర్క్, కుట్రదారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని దర్యాప్తు సంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. ప్రధాని నేతృత్వంలో రెండు నిమిషాల మౌనం పాటించి మృతుల ఆత్మశాంతి కోరారు. తరువాత మంత్రివర్గం ఒక తీర్మానం ఆమోదిస్తూ "ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ సహించమని, దేశ భద్రతతో రాజీ పడబోమని" స్పష్టంచేసింది.



**ఉన్నతస్థాయి సమీక్ష - కేబినెట్ భద్రత కమిటీ చురుకుగా**

పేలుడు అనంతరం మొత్తం పరిస్థితిని ఉన్నతాధికారులతో కేంద్రం నిరంతరం సమీక్షిస్తోంది. మోదీ నేతృత్వంలోని భద్రతపై కేబినెట్ కమిటీ కూడా సమావేశమై తాజా పరిస్థితిపై చర్చించింది. రక్షణ, హెూం, నిఘా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో భద్రతా చర్యలను పునఃపరిశీలించారు. ఈ ఘటనను మతిలేని ఉగ్రవాద చర్యగా అభివర్ణించిన కమిటీ, దేశంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చింది. వైద్య, అత్యవసర సేవా విభాగాలు, పోలీసులు, సాధారణ పౌరులు చూపిన వేగం, అంకితభావం పట్ల కేబినెట్ ప్రశంసలు తెలిపింది.

**ఆర్థిక రంగంలో కీలక నిర్ణయాలు**

ఉగ్రదాడి ఘటనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గం పలు ప్రధాన ఆర్థిక నిర్ణయాలు కూడా తీసుకుంది.

**25,060 కోట్లతో ఎగుమతి ప్రోత్సాహక మిషన్**

దేశీయ ఉత్పత్తుల ఎగుమతిని బలోపేతం చేయడానికి కేంద్రం కొత్త ఎగుమతి ప్రోత్సాహక మిషన్ కు ఆమోదం తెలిపింది. ఆరు ఆర్థిక సంవత్సరాల వ్యవధిలో రూ. 25,060 కోట్లతో ఈ కార్యక్రమం అమలు చేయనుంది.

**ఈ పథకంలో రెండు ఉప కార్యక్రమాలు ఉన్నాయి:**

**నిర్యాత్ పోత్రాహన్: 10,410 కోట్లు, నిర్యాత్ దిశ: 14,659 కోట్లు**

అమెరికా విధించిన సుంకాలనేపథ్యంలో, భారత ఎగుమతి దారులకు ఉపశమనం కలిగించనుందని ప్రభుత్వం భావిస్తోంది.

దేశీయ ఉత్పత్తి పెంచడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం లక్ష్యంగా గ్రాఫైట్, సేసియం, రుబీడియం, జిర్కోనియం వంటి అరుదైన ఖనిజాలపై రాయల్టీ రేట్లను హేతుబద్ధం చేయాలని నిర్ణయించారు. ఈ సవరణతో ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

**ఎగుమతిదారులకు 100% క్రెడిట్ గ్యారంటీ**

ఎగుమతి రంగం, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (%మీవీజు%) వృద్ధికి ఊతమిచ్చే విధంగా కొత్త క్రెడిట్ గ్యారంటీ పథకంకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన ఎగుమతిదారులకు 100% క్రెడిట్ గ్యారంటీ కవరేజీ అందించనుంది. అదనంగా ?20,000 కోట్ల రుణ సౌకర్యం కల్పించబడుతుంది.

**ప్రభుత్వం సందేశం**

కేంద్ర మంత్రివర్గం తేల్చి చెప్పింది ు దేశ ప్రజల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ సహించబోమని, బాధిత కుటుంబాలకు పూర్తి మద్దతు అందిస్తామని స్పష్టంచేసింది. ఒకవైపు దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, మరోవైపు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

## కాళేశ్వరం కమిషన్‌పై విచారణ...

# జనవరికి వాయిదా

**కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని పిటిషన్**

**పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్**

**ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు**

**కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3వారాల సమయం**



కాళేశ్వరం కమిషన్ విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తి జీఎం మోయినుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అదేవిధంగా ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు నలుగురు పిటిషనర్లకు మరో మూడు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు కేసులో అంతకు ముందు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జనవరి రెండో వారానికి మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే.

## ఆ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి

# నష్టపోతున్నారు

ఈ విషయంలో చేసిన తప్పుకు క్షమించండి: ప్రకాశ్ రాజ్

బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు ప్రకాశ్ రాజ్


2016లో తాను ప్రమోట్ చేశానని,
ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నానని వెల్లడి

**తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పుతప్పే అన్న ప్రకాశ్ రాజ్**



బెట్టింగ్ యాప్స్‌లు, గేమింగ్ యాప్స్‌లలో పెట్టుబడులు పెట్టి ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనివల్ల వారి కుటుంబాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నటుడు ప్రకాశ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2016లో తాను ఒక యాప్‌న ప్రమోట్ చేశానని, అయితే ఆ యాప్ 2017లో బెట్టింగ్ యాప్‌గా రూపాంతరం చెందిందని ఆయన తెలిపారు. వెంటనే తాను ఆ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని ప్రకాశ్ రాజ్ అన్నారు. ఈ విషయంలో తాను క్షమాపణ కోరుతున్నానని ఆయన తెలిపారు. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ల కారణంగా ఎంతోమంది నష్టపోయి, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందని, కష్టపడితేనే డబ్బులు వస్తాయని కాబట్టి అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు తనను క్షమించాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటానని ఆయన అన్నారు.

## దేశంలో 6 ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపులు



హైదరాబాద్: దేశంలో పలు ఎయిర్ పోర్టులకు బాబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. విమానాశ్రయాలను పేల్చేస్తామంటూ వచ్చిన మెయిల్‌తో అదికారులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, త్రివేంద్రం, గోవా ఎయిర్‌పోర్టులను పేల్చివేస్తామంటూ ఇండిగో, ఎయిరిండియా ఎయిర్ లైన్స్ కార్యాలయాలకు మెయిల్స్ పంపించారు. దీంతో ఎయిర్ పోర్టు భద్రత దళాలు తనిఖీలు చేపట్టాయి. ఆరు ఎయిర్ పోర్టుల్లో బాంబు స్క్వాడ్ విస్తృత తనిఖీలు చేస్తున్నాయి. ఢిల్లీలో పేలుడు ఘటనతో అంతటా అలర్ట్ ప్రకటించగా రెండు కేసుల్లో మూలాలను వెతికిపట్టుకునేందుకు ఢిల్లీ పోలీస్, ఎన్ఐఏ, నిఘా ఏజెన్సీల బృందాలు దేశవ్యాప్తంగా దర్యాప్తు కోసం బయల్దేరాయి. మంగళవారం కశ్మీర్‌లో నలుగురు అనుమానితులను అరెస్ట్‌చేశారు. ఢిల్లీలోని ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్లు, బస్ టర్మినళ్ల వద్ద కట్టుదిట్ట భద్రత కొనసాగుతోంది. భారతావని ఉలిక్కిపడేలా చేసిన కారు పేలుడు ఘటనను ఉగ్రవాద దుశ్చర్యగా కేంద్ర దర్యాప్తు సంస్థలు అనధికారికంగా ప్రకటించాయి. ఉగ్ర వైద్యుడు డాక్టర్ ఉమర్ మొహమ్మద్ నబీ అత్యంత విస్ఫోటక స్వభావమున్న అమ్మోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్ (ఏఎన్ఎఫ్ఓ)తో నిండిన కారును ఎర్రకోట సమీపంలో నడిరోడ్డుపై పేల్చేశాడని తొలుత వార్తలొచ్చాయి. అయితే ఆరుబయట అధిక వేడిమి, ఒత్తిడి కారణంగా అమ్మోనియం నైట్రేట్ పేలిపోయి ఉంటుందని జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఐ20 కారును జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లా లీథ్‌పురాకు చెందిన ఉమర్ నబీ నడిపినట్లు సమీప సీసీటీవీ కెమెరాల్లో రికార్డయింది. దీంతో కారులో ఉన్నది అతనేనా కాదా అనేది శాస్త్రీయంగా నిర్ధారించేందుకు ఉమర్ తల్లి షమీమా బానో నుంచి డీఎన్ఏ శాంపిల్లను సేకరించారు. ఇప్పటికే ఆమెతోపాటు ఉమర్ సోదరులు ఆషిక్ అహ్మద్, జహూర్ అహ్మద్‌లను పోలీసులు అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్నారు. పుల్వామాలోని ఉమర్ ఇంట్లో సోదాలుచేసి కీలక డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాదీనం చేసుకున్నారు. కారు పేలినప్పుడు అందులో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు తెలుస్తోంది. చికిత్స చెందుతున్న క్షతగాత్రులు ముగ్గురు మంగళవారం ప్రాణాలు కోల్పోవడంతో సోమవారం నాటి పేలుడు ఘటనలో మరణాల సంఖ్య 12కు పెరిగింది.

### నాగార్జున కుటుంబంపై వ్యాఖ్యలకు

## మంత్రి కొండా సురేఖ పశ్చాత్తాపం



వరంగల్, నవంబర్ 12 : సినీనటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై గతంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత ఆమె తన 'ఎక్స్' (మాజీ ట్విట్టర్) ఖాతా ద్వారా ఒక పోస్ట్ పెట్టి క్షమాపణ తెలిపారు. తన వ్యాఖ్యలతో నాగార్జున కుటుంబం మనస్తాపానికి గురై ఉంటే తనకు బాధగా ఉందని తెలిపారు. "నాగార్జున గారి కుటుంబాన్ని కించపరచాలన్న ఉద్దేశం ఎక్కడా లేదు. గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను" అని సురేఖ పేర్కొన్నారు. ఇదే సమయంలో, ఆమెపై నాగార్జున ఇప్పటికే పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే. ఆ కేసు ప్రస్తుతం కోర్టులో విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో సురేఖ అకస్మాత్తుగా అర్ధరాత్రి పశ్చాత్తాపం వ్యక్తం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పలు వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సూచనలతోనే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. మరోవైపు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఉన్న విభేదాలు కూడా సర్దుకున్నాయన్న సంకేతాలు వస్తున్నాయి. తాజాగా మేడారం జాతరలో అభివృద్ధి పనులను పరిశీలిస్తూ, అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న సురేఖ, ఆ సందర్భంలో కూడా సహచర మంత్రులతో కలిసి కనబడినట్లు సమాచారం. దీంతో, రాజకీయ వర్గాల్లో సురేఖ తాజా నిర్ణయం కాంగ్రెస్ లోపలి సమన్వయానికి సంకేతమని విశ్లేషిస్తున్నారు.

## ఇదేనా బంగారు తెలంగాణ?

కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని, ఐసీయూలో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూదాన్ భూములను ఎందుకు వెనక్కి తీసుకోలేదని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ఏపీ చేతుల్లో ఉంటే, ఎడమ కాలువను కేంద్రం చేతుల్లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని, దానికోసం జాగృతి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు పండించిన పత్తిలో 20 శాతం తేమ ఉన్నప్పటికీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు, కవిత పర్యటనను పురస్కరించుకుని జాగృతి నాయకులు నల్గొండ పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హెూర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అయితే, మున్సిపల్ అధికారులు వాటిని రాత్రికి రాత్రే తొలగించడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు, మంత్రి కోమటిరెడ్డికి ఎలాంటి పంచాయతీ లేదు. అయినా నా ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?" అని ఆమె మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి అరెస్ట్ చేసిన జాగృతి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాను ప్రజా సమస్యలపై పోరాడేందుకే నల్గొండ వచ్చానని, రాజకీయాలు చేసేటప్పుడు బలమైన అభ్యర్థులనే బరిలో దింపుతామని అన్నారు. "జాగృతి నాయకులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు" అని కవిత వ్యాఖ్యానించారు.

## నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై భారీ జరిమానాలు

రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థ నిరంతరంగా పని చేసేలా ప్రణాళిక రూపొందించి దాన్ని కఠినంగా అమలు చేయాలి అని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్ సేఫ్టీ పర్యవేక్షణ కోసం మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాబోయే రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా ప్రజల్లో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, రవాణా శాఖ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మాట్లాడుతూ, మహిళా ఆటోలకు అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. "మహిళలు రవాణా రంగంలో ముందుకు రావడానికి అన్ని విధాల సహకారం అందిస్తాం" అని ఆయన అన్నారు.

## సీఎంతో ఎలాంటి విభేదాలు లేవు

వచ్చాను, పార్టీ అప్పగించే బాధ్యత ఏదైనా సమర్థంగా నిర్వర్తిస్తాను. మంత్రి పదవి కోసం ఎక్కడా ఒత్తిడి చేయలేదు, ఆసక్తి చూపలేదు. సీఎంతో పాటు మొత్తం మంత్రివర్గం నాకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు" అని తెలిపారు. "నా, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టంగా చెబుతున్నా. పార్టీ అంతర్గతంగా సంపూర్ణ ఐక్యత ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా కృషి చేస్తోంది" అని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ సచివాలయంలో భారీ బదిలీలు

బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు నవంబర్ 12, 2025న వెలువడ్డాయి. సచివాలయంలో శాఖల పనితీరులో సౌలభ్యం, సమర్థత పెంచే లక్ష్యంతో ఈ బదిలీలను చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం చాలా మంది అధికారులు ఒకే విభాగంలో సంవత్సరాలుగా కొనసాగుతుండటం. దీనివల్ల కొత్త దృక్పథం, పారదర్శకత కోసం స్థానచలనాలు అవసరమని భావించింది. అధికారుల బదిలీలతో సంబంధిత శాఖల వారీగా ఎవరు ఎక్కడికి బదిలీ అయ్యారనే పూర్తి వివరాలు అధికారిక జాబితాలో అందుబాటులో ఉన్నాయి, వాటిని ప్రభుత్వం త్వరలో సర్క్యులర్ రూపంలో అందించనుంది. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ ఏడాదిలో సచివాలయంలో ఇది రెండోసారి జరుగుతున్న భారీ స్థాయి బదిలీ. గతంలో 2025 ఫిబ్రవరి నెలలో 172 మంది సెక్షన్ ఆఫీసర్ల బదిలీలు ప్రభుత్వం చేసింది. ఆ తర్వాత ఇంత పెద్ద స్థాయిలో బదిలీలు జరగడం ఇదే మొదటిసారి.

# తీర్పుల జాప్యంపై కొరడా



వెలువరించిన తీర్పుల సంఖ్యను తప్పనిసరిగా ఈ డాష్‌బోర్డులో వెల్లడించాలని స్పష్టం చేసింది. జార?ంద్ హైకోర్టులో తీర్పులు సుదీర్ఘకాలం పాటు రిజర్వ్‌లో ఉండిపోతున్న ఉదంతానికి సంబంధించిన ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులోని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పారదర్శకత అత్యవసరమని అభిప్రాయపడింది. అంతేగాక 'ప్రతి హైకోర్టులో, ఏ న్యాయమూర్తి ఎన్ని తీర్పులు రిజర్వ్ చేశారు, వాటిలో ఎన్ని వెలువరించారు, ఎన్ని రోజుల్లో ఆ ప్రక్రియ పూర్తిచేశారు.. అనే వివరాలు ప్రజలందరికీ తెలియాలి. ఆరు నెలలు దాటినా వెలువరించని తీర్పులు ఎన్ని? ఆరు నెలల తర్వాత వెలువరించినవి ఎన్ని? అన్నింటికంటే ముఖ్యంగా, తీర్పు వెలువరించిన తర్వాత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడానికి ఎన్ని రోజులు పడుతోంది అనేది స్పష్టంగా తెలియాలి' అని జస్టిస్ సూర్యకాంత్ నొక్కిచెప్పారు. దీనికి జస్టిస్ బాగ్చి స్పందిస్తూ, 'ఇది ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల పారదర్శకతను, జవాబుదారీతనాన్ని చూపిస్తుంది' అని అన్నారు. ఈ ఏడాది జనవరి 31లోపు రిజర్వ్ చేసి, మే 5, 2025 నాటికి కూడా వెలువరించని తీర్పుల వివరాలపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌ను గతంలోనే ఆదేశించింది. బుధవారం నాటి విచారణలో, కొన్ని హైకోర్టులు మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేశాయని, మిగిలినవి ఇంకా సమర్పించలేదని ధర్మాసనం గుర్తించింది. నివేదిక ఇవ్వని రిజిస్ట్రార్ జనరల్స్ రెండు వారాల్లోగా అఫిడవిట్లు సమర్పించాలని, లేనిపక్షంలో తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ సందర్భంగా, అమికస్ క్యూరీ ఫౌజియా షకీల్ నివేదికను పరిశీలించిన ధర్మాసనం, అన్ని హైకోర్టులకు మరికొన్ని కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత విధానంలో భాగంగా తీర్పు రిజర్వ్, వెల్లడి, అప్‌లోడ్ తేదీల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచడానికి ప్రస్తుతం హైకోర్టులు అనుసరిస్తున్న విధానం ఏమిటో తెలపాలని చెప్పింది. ఈ సమాచారాన్ని బహిర్గతం చేయడం వల్ల ఏవైనా ఇబ్బందులు లేదా ప్రతికూల పరిణామాలు ఎదురవుతాయని భావిస్తే, ఆ వివరాలను కూడా తెలియజేయాలని చెప్పింది. నాలుగు వారాల్లోగా ఈ వివరాలపై అఫిడవిట్లు దాఖలు చేయాలనిరిజిస్ట్రార్ జనరల్స్‌కు సూచించింది.



## చారకొండ నూతన ఎస్సైని సన్మానించిన సత్య హరిచంద్ర పౌండేషన్

కల్వకుర్తి, నవంబర్ 12 మిర్రర్ ప్రతినిధి:- చారకొండ మండలానికి నియమితులైన నూతన ఎస్సైని సత్య హరిచంద్ర పౌండేషన్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, సభ్యులు రాములు యాదవ్, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... "మండలంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవించేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో, ఆయన నేతృత్వంలో చారకొండ మండలం శాంతి భద్రతల పరంగా మరింత ముందడుగు వేస్తుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.అలాగే, పోలీసు శాఖ మరియు ప్రజల మధ్య అవగాహన పెంచడం ద్వారా నేరాల నిర్మూలనకు సహకరించాలని పౌండేషన్ సభ్యులు కోరారు. స్థానిక యువతలో సేవా భావాన్ని పెంపొందించేందుకు సత్య హరిచంద్ర పౌండేషన్ తరచుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు సోమయ్యకు ఘన నివాళులు

### - పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.

### - కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం

కల్వకుర్తి నవంబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సోమయ్య మంగళవారం మృతి చెందాడు.బుధవారం మృతుడికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయ0 గా గోలి శ్రీనివాస్ రెడ్డి రూ"10,000 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎద్మ సత్యం రూ"5 వేలు ఆర్థిక సహాయాన్ని సోమయ్య తల్లి కి అందజేశారు. సోమయ్య కుటుంబాన్నీ టిఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపి వెంకటయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వెల్దండ మండల టిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కొండల్ యాదవ్, శ్రీను, అశోక్, ప్రభాకర్, యాదగిరి తదితరులు ఉన్నారు.



## చారకొండ ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి, నవంబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- చారకొండ నూతన ఎస్సైను మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే. బాలరాం గౌడ్ , నాయకులు మాట్లాడుతూ.. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై స్థానిక ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చారకొండ పోలీస్ విభాగం ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సేవలు అందించాలని కోరారు. ప్రజలకు స్నేహపూర్వకంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్, సత్య హరి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్, నిరంజన్, నృపాల్ నాయక్, సైదుల్ మహారాజ్, వి. వెంకటేష్, డీలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12

బుధవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థి, విద్యార్థినీలకు అక్రమ దత్తత, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మ్యాకల దివ్య మాట్లాడుతూ.. అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చాక మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లల్లో జన్యు పరమైన సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. బాలికలకు యుక్త వయస్సు వచ్చిన వెంటనే వివాహాలు చేసి తల్లిదండ్రులు చేతులు దులుపుకుంటున్నట్లు తెలిపారు. అలా చేయడం వల్ల భవిష్యత్‌లో వారు అనేక కుటుంబ సమస్యలతో పాటు ఆరోగ్య, మానసిక సమస్యలను ఎదుర్కొంటారన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పిల్లల దత్తత చాలా సులభం అని, ప్రభుత్వమే ఆ అవకాశం కల్పించినందున ప్రతి ఒక్కరు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దత్తత తీసుకోవాలని, అవిధంగా చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్ లు యూసుఫా బేగం, అన్నపూర్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098- ఆరుట్ల రజిత, పి. భూమేష్ ఎన్ జి ఓ, బి నాగేంద్రప్రసాద్, విఓఏ లు మోరపు విజయ, చల్ల నవత, మహిళలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్న ప్రసాద వితరణ





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ మూడో రోజు.12.11.2025 రోజున నిర్వహించారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు ఊడుగు లక్ష్మీ - సతీష్ గౌడ్ దంపతులు, వారి కుమారులు శ్రీకాంత్ గౌడ్, తరుణ్ గౌడ్ లు బుధవారం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్య అన్న ప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని, తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురూ ఆరోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ నిర్వాహకులు తొర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్లెం నాగరాజు గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందోజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, బందారపు శివగౌడ్, చెరుకు చైతన్య, తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్, తొర్పునూరు శివ, చెరుకు చందు, ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### ఏబివిపి ఆధ్వర్యంలో రాయికల్ లో రాస్తారోకో

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోక నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మనోజ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకుండా పెండింగ్ లో ఉంచిన ?8,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌ల కారణంగా మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. పై చదువులు కొనసాగించాలంటే స్కాలర్షిప్‌లు రాకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల నుండి సర్టిఫికెట్ల కోసం అదనపు రుసుములు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ఖబర్దార్ రేవంత్ రెడ్డి! స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుంటే, నీ గద్దె గద్ద దింపే వరకు విద్యార్థి పరిషత్ ఉద్యమాలు కొనసాగిస్తాం" అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరీష్, కార్తీక్, సంజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురికి జైలు శిక్ష

### ::: ఎస్సై మాధవరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురికి స్థానిక కోర్టు జైలు శిక్షతో పాటు జరిమాన విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి బుధవారం తెలిపారు.ఆయన వివరాల ప్రకారం 1.సయ్యద్ గౌస్ (25) గాంధీనగర్,2.ఎస్. మల్లికార్జున్ రెడ్డి,కల్వకుర్తి 3.కడారి మల్లేష్ (35) తిలక్‌నగర్ 4. కోట్ల శివయ్య (32) తిమ్మరాశి పల్లి 5.మహ్మద్ ఖాన్ (42) బాల్రామ్ నగర్,పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వీరిని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకుని కోర్టుకు హాజరుపరచగా జడ్జి కావ్య జాడ జైలుశిక్ష తో పాటు జరిమానా విధించారని తెలిపారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి చౌటుప్పల్ మండలం కోయిలగూడెం లో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో గత 9 సంవత్సరాల నుండి మాలధరించే భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొన సాగుతుంది. అందులో భాగంగా 12/11/2025 నుండి నిత్య అన్నదాన కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ( వాయు మండలగణపతి) దేవాలయం, కొయ్యలగూడెం నందు ఈరోజు నుండి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఈ యొక్క కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా పబ్బు రాజు గౌడ్, వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా అయ్యప్ప సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన వితరణ కార్యక్రమం ట్రస్ట్ సభ్యులను అభినందించారు. వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన ట్రస్టు సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, బోయ దేవేందర్, అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు రవ్వ సంతోష్ కుమార్ గురు స్వామి, కోయిలగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల సంతోష్, మరియు అయ్యప్ప స్వామి సేవా సమితి ట్రస్ట్ స్వాములు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## అవగాహన సదస్సులో ఆర్టిఐ కమిషనర్‌ని కలిసి సమస్యలు వివరించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిఐ కమిషనర్ రావడం జరిగింది,జిల్లాలోని ఆర్టిఐ పై అవగాహన సదస్సు నిర్వహించి. దాని యొక్క పని విధానాలు, బాధ్యతలు, సమస్యను పరిష్కరించే దిశా దశని వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ఆర్టిఐ కమిషనర్ నీ కలిసి జిల్లాలోని వివిధ సమస్యల గురించి వివరించడం జరిగింది,వారిని కలెక్టర్ సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షిన్స్ యాదవ్,అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, జిల్లా వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి పైపులైను పగిలి నెలలు గడుస్తున్న పట్టించుకోని మారేడ్ పల్లి జలమండలి అధికారులు



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 12...నిత్యం అత్యంత రద్దీగా ఉండే మెట్టుగూడ ఆలుగడ్డ భావి చౌరస్తాలో మంచినీటి పైపులను పగిలి రోడ్లపై ప్రవహిస్తుంది. దీని కారణంగా రోడ్డు గుంతలు ఏర్పడి కంకర తేలి ప్రమాదకరంగా తయారయింది. దీనితో ఇటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యను మారేడ్ పల్లి జలమండలి మేనేజర్ వినోద్, జిఎం.వినోద్ తదితర అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాహనదారులు మండిపడుతున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారులు గుర్తించి పైపులైనుకు మరమ్మతులు చేయించాలని గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతు పనులు చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా ఏళ్ల తరబడి ఆళ్లగడ్డ బావి నుంచి రైల్ నిలయం వెళ్లే రైల్వే బ్రిడ్జి కింద నిత్యం డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తూ వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది ఈ సమస్యపై కూడా అధికారులు దృష్టి సారించాలని వాహనదారులు పేర్కొంటున్నారు.



# కళ్యాణం లక్ష్మి చెక్కులు పంపిణీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా నలుగురికి మంజూరైన కళ్యాణం లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తాసిల్దార్ మీరాబాయి ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...




## అన్నా మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా గ్రీన్ డే

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్12

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో అన్న మెమోరియల్ ఇన్నోటివ్ హైస్కూల్ లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో విద్యార్థులు గ్రీన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అన్నా మెమోరియల్ హై స్కూల్ చైర్మన్ చిన్నపరెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రీన్ డే సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు డ్యాన్సులు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు ప్రిన్సిపాల్ సునీత, రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉజ్జిని భారతమ్మ దశదినము కర్మలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర కుమార్, ఉజ్జిని యాదగిరిరావు, బిఆర్ఎస్ నాయకులు మాధవరం నరసింహారావు

### ఉజ్జుని భారతమ్మ కుమారుడు హనీష్ రావును పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, మాధవరం నరసింహారావు

ఎల్బీనగర్,12 నవంబర్ మునుగోడు నియోజకవర్గం స్వర్గీయ మాజీ శాసనసభ్యులు, కమ్యూనిస్టు పార్టీ దిగ్గజా నేత ఉజ్జుని నారాయణరావు కుటుంబ సభ్యురాలు ఉజ్జిని భారతమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం, చింతపల్లి మండలం, గడియ గౌరారం గ్రామంలో బుధవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీందర్ కుమార్, మా మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహారావు, సీనియర్ పాత్రికేయులు బద్దుల మల్లేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై ఉజ్జుని భారతమ్మ నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతమ్మ కుమారుడు ఉజ్జుని హరీష్ రావుకు తీవ్ర సానుభూతిని ప్రకటించి ఆయనకు ధైర్యం చెప్పారు. దశదినకర్మ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిలు, అనిల్ రావు, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

### అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న వైద్యులు డాక్టర్ సృజన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ డిస్టిక్ గవర్నర్ కోదండరాం జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో సుమారు 70 మంది నిరుపేదలకు బుధవారం అన్నప్రసాదం పంపిణీ చేశారు. పట్టణంలోని ఇటిక్యాల్ రోడ్డు వద్ద ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సృజన, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొయ్యేడి మహిపాల్, కాటిపెల్లి రాంరెడ్డి, కొమ్ముల ఆది రెడ్డి, బొమ్మకంటి నవీన్, ఆడెపు రాంప్రసాద్, కట్ల నర్సయ్య, పారిపెల్లి శ్రీనివాస్, మోర రామ్మూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాలకు బాసటగా వివాహానికి బియ్యం అందజేత

### పానుగోతు బాలు నాయక్,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్

సంస్థాన్ నారాయణపురం,నవంబర్12,( వార్త మిర్రర్)యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకంబావి తండా వాస్తవ్యులు రమవత్ అనిత,వెంకటేష్ దంపతుల కుమార్తె వివాహానికి పెల్లి కానుక గా(100,కిలోల) బియ్యం, అదేవిధంగా కరంటోతు రాజీ,రాజు దంపతుల కుమార్తె వివాహానికి (100 కిలోల) బియ్యం అందజేశారు పానుగోత్ బాలు నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ,ఎస్టి విజిలెన్స్ కమిటీ డైరెక్టర్.ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోత్ రమేష్ నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు పానుగోత్ క్రిష్ణ,వద్య్య శంకర్,రమావత్ లాల్సింగ్,దేవుజ,రమావత్ రమేష్,కరంటోత్ రఘు,లబ్ధిదారులు, గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రూ. 9.4 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 12... సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ జీఆర్పీ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఒడిశాలోని రాయగడ నుంచి మహారాష్ట్ర రాజధాని ముంబై నగరానికి భారీగా గంజాయి తరలిస్తుండగా, స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు వ్యక్తుల నుంచి 18 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ. 9.4 లక్షలుగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి తరలిస్తున్న వారిని అజయ్ కుమార్(35), రాణిదేవి(40)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ కూడా బీహార్ లోని నలంద ఏరియాకు చెందిన వారని తెలిపారు. ఈ గంజాయి స్మగ్లింగ్లో ప్రధాన సూత్రధారి పంకజ్ (ఒడిశా) పరారీలో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. అజయ్ కుమార్, రాణిదేవి కలిసి గంజాయినితరలించేందుకు ప్రతి ట్రిప్ కు రూ.5 వేలు తీసుకుంటున్నారు. ఒడి శాలో ని మునిగూడ ఫారెస్ట్ఏరియాలో పంకజ్ నుంచి గంజాయిని తీసుకొని,ముంబైకి రైల్లో త రలి స్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా గంజాయిని ట్రాలీ సూట్కేసుల్లో నింపి తరలిస్తు న్న ట్లు పోలీసులు నిర్ధారించారు. వీరిద్దరూ ముంబై ఎల్ టీటీ ఎక్స్ప్రెస్ ఎక్కారు. సికింద్రాబాద్ స్టేషన్లో తాము ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించే సరికి గంజాయి బయటపడిందని పోలీసులుతెలిపారు.

# దేవరకొండలో ఆర్.ఎం.పి (డాక్టర్ల) హవా

**పల్లెలు దాటి పట్టణాలకు వలస వచ్చిన ఆర్ఎంపి వైద్యం.. పట్టణాలలోనే కార్పొరేషన్ స్థాయిలో ఆర్ఎంపి వైద్యం**

**పేదోడి వైద్యం పేరుతో నిండుగా దోచుకుంటున్న ఆర్.ఎం.పి.. ఆర్ఎంపీ దవఖానాలో సకల సదుపాయాలు**

**ఆసుపత్రిలోనే మందుల షాపు, ల్యాబ్.. సర్వరోగలకు ఒకే ఒక్కడు ఆర్ఎంపి డాక్టర్**

**ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు తుంగలో తొక్కిస్తున్న ఆర్ఎంపి వైద్యులు**

**చోద్యం చూస్తున్న జిల్లా, మండల స్థాయి వైద్యాధికారులు**






దేవరకొండ నవంబర్ 12 వార్త మిర్రర్ పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చిన ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపి డాక్టర్లే. దేవుళ్లను ఎంతగా నమ్ముతారు అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్లను నమ్ముతూ ఉంటారు. ఇదే అదునుగా చూసుకున్న ఆర్ఎంపీ డాక్టర్లు పల్లెలను వదిలి పట్టణాలలో ఆధునిక అంగులతో ఆర్భాటాలతో ప్రజలకు మరింత ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని అందించడంలో వెను కడుగు వేయడం లేదు. దేవరకొండ పట్టణంలో యదేచ్ఛగా ఆర్ఎంపి డాక్టర్ల హవా మూడు పువ్వులు ఆరుకాయల్లాగా వారి వ్యాపారం జరుగుతుందని అనడంలో అతిశయోక్తి లేక పోలేదు.. ముఖ్యంగా దేవరకొండ పట్టణంలోని ప్రధాన బస్టాండ్ కేంద్రంగా పుట్టగొడుగుల ఆర్.ఎం.పి క్లినిక్ లు వెలిశాయి. ఇంతకు ముందులా పల్లెల్లో ఆర్ఎంపీ వైద్యం అంటే గ్రామస్థాయిలో చిన్నపాటి చికిత్సకు వారు అవసరమైన చికిత్సను అందించి మెరుగైన చికిత్స కోసం పట్టణాలకు నగరాలకు వెళ్లి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండాచికిత్స చేయించుకునేవారు. ఇదే అదునుగా చేసుకొని దేవరకొండ పట్టణంలో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వేలకు వేలు కిరా యిలు చెల్లిస్తూ ఆర్ఎంపీ డాక్టర్లు కూడా కార్పొరేట్ స్థాయిలో పల్లెల్లో పేదోడి వైద్యాన్ని పట్టణాల్లో పేదోడి వైద్యం పేరిట వేలకు వేలు దోచుకునే దుకాణాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా అదే ఆర్ఎంపి వైద్యుడు వివిధ పరీక్షల పేరిట పే దోడి నుండి వేలకు వేలు తీసుకోవడంలో వెనుకడుగు వేయ డం లేదు. అంతేకాకుండా వారి హాస్పిటల్ కి చికిత్స కోసం వస్తే మాత్రం సూది ఇచ్చేది, మందులు ఇచ్చేది, రక్త పరీక్షలు చేసేది కూడా ఆర్ఎంపీ డాక్టర్ అంతేకాకుండా వారికి అదే ఆసుపత్రిలో గ్లూకోస్ ఎక్కించేది కూడా ఆర్ఎంపీ డాక్టర్. ఇదంతా ఒకటే చోట ఆర్ఎంపీ డాక్టర్ చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వారీ తనిఖీలు అంతంత మాత్రంగా ఉండ టంతో అందిన కాడికి రోగులను దోచేయడంలో సిద్ధహ స్తులుగా ఆర్ఎంపీ డాక్టర్లు ముందు వరుసలో ఉన్నారు. గ్రామాలలో ఆర్ఎంపి వద్ద వైద్యం చేయించుకుని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తే వారు చాలామంది ఉండేసరికి అసలు ఆర్ఎంపి వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొని వాళ్లు కూడా ఉన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రధాన మండలాలు గ్రామాలలో సరైన వైద్య సేవ లేకపోవడం రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇదే అదునుగా భావించి ఆర్ఎంపీ డాక్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా అయ్యింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు ప్రైవేటు ఆసుపత్రులు అంటే బిల్లులకు జెర్సీ ఇంకొందరు ఊళ్ళల్లో ఉండే ఆర్ఎంపీ దగ్గరే వైద్యం చేయించుకోవాలన్నా అలవా టును అదునుగా చూసుకొని పట్టణంలో తమ హాస్పటల్ ఉందంటూ రోగులనుండి డబ్బులు దండుకునే ముందు వరుసలో ఈ ఆర్ఎంపీలు ఉన్నారు. పట్టణాలలో ఉండే ప్రైవే టు కార్పొరేట్ ఆసుపత్రిలో యజమాన్యాలతో వైద్యులతో కుమ్మక్కై ఫలానా ఆసుపత్రికి వెళ్ళండి అని వారి చెయ్యి దాటాక ఆస్పత్రులకు పంపడం జరుగుతుంది. అంతేకా కుండా ఆర్ఎంపీలు పంపిన రోజు వద్ద నుండి ఆసుపత్రుల పరీక్షలు అంటూ వేలకు వేలు గుంజుతు అందులో కొంత మొత్తాన్ని వీరికి కమిషన్ గా చెల్లిస్తూ ఉన్నారు. ముఖ్యంగా దేవరకొండ పట్టణంలో శీతాకాలం,వర్షాకాలంలో ఆర్ఎంపి హాస్పిటల్ సీజనల్ వ్యాధులతో పాటు దోమల వల్ల సంక్రమించే డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల వ్యాప్తి చెందుతున్న క్రమంలో గ్రామాలలో ప్రజలు మంచం పడుతూ ఉంటారు. ఇదే అదనగా భావించి కొత్త కొత్త వైద్యం నేర్చుకున్న ఆర్ఎంపీలు పీఎంపీలు సైతం పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నారు. నిబంధనలు పాటించకుండా పైద్యాధి కారులు కమిషన్లు తీసుకొని అనుమతులు ఇస్తున్నారు అన్న వాదనలు ఆరోపణలు లేకపోలేదు. కమిషన్లతోపాటు ప్రజల వైద్యాన్ని ఆధునికతతో పట్టణ స్థాయి వైద్యం అంటూ మోసం చేసే ఆర్ఎంపీలు ప్రైవేటు ఆసుపత్రులకు కమిషన్ పేరిట 30 నుంచి 40 శాతం కమిషన్లు తీసుకునే ఆర్ఎంపీలు అవ సరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను ప్రైవే టు హాస్పటల్ పంపించు వారికి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఆర్ఎంపీలకు అడ్డుకట్ట వేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తు న్నారు. ఇలాంటి నకిలీ అక్రమ (శంకర్ దాదా ఎంబిబిఎస్) లను ఎన్ని రోజులు బహిరంగ ప్రదేశాలలో ప్రథమ చికిత్స అనే పేరిట వైద్యం అందిస్తూ కాసుల వర్షం కురిపించడం కోసం నిత్యాన్వేషణగా ప్రజల ప్రాణాలకు సంకటంగా ఆర్.ఎం.పి డాక్టర్...ఆర్ఎంపీ లకు మందులు ఎలా వస్తున్నాయి...!పల్లెల్లో చిన్న చిన్న ఆసుపత్రులను ఏర్పాటు చేసుకొని వైద్యం అందించాల్సిన గ్రామీణ వైద్యులకు వైద్య శాఖ నిబంధనల ప్రకారం ఔషధ డీలర్లు మెడికల్ దుకాణ దారులు మందుల గ్లూకోజ్ బాటిల్స్ విక్రయించరాదు కానీ చాలామంది ఆర్ఎంపీలు వద్ద అన్ని రకాల జబ్బులకు మందులు ఉత్తరాంధ్ర లభిస్తుందని అసలు ఈ మందులు వీరికి ఎవరు సరఫరా చేస్తున్నారా అనేది ప్రశ్నగా మిగులుతుంది వాస్తవానికి మందులు వాడాలో అవగాహన లేని వీరు తెలిస్తే లేని వైద్యం చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అని వాదనలేకపోలేదు జిల్లా ఔషధా నియంత్రణ శాఖ మెడికల్ ఏజెన్సీలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తే నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు చాలానే ఉంటాయని అంటున్నారు.నిబంధనలు పాటించని ఏజెన్సీలు:::దేవరకొండ నియోజకవర్గం లో మెడికల్ దుకాణాలు , వివిధ కంపెనీలకు చెందిన ఏజెన్సీలు ఉన్నప్పటికీ ఔషధ నియంత్రణ శాఖ నిబంధనల ప్రకారం వైద్యుల సిఫారసులు లేకుండా మందులు విక్రయించడానికి అనుమతులు లేవు కానీ కాసుల కక్కుర్తి కోసం ఆయా దుకాణాలు ఏజెన్సీల నిర్వాహకులు పల్లెల్లో నే కాకుండా పట్టణాలలో కూడా ఆస్పత్రులు ఏర్పాటు చేసుకున్న ఆర్ఎంపీలకు ఇష్టరాజ్యంగా మందులను సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఔషధ నియంత్రణ శాఖ అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీలు చేయడంలో అధికారులు అంతా అనుకూలంగా తనిఖీలు చేయడం లేదు. ముఖ్యంగా పట్టణాలలో ప్రైవేటు హాస్పిటల్స్ తో పాటు ఆర్.ఎం.పి ఆసుపత్రిలో కూడా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఔషధశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పలు అనుమానాలు లేవనెత్తుతున్నాయి. కమిషన్ల కోసం కక్కుర్తి పడి సోదాలు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారా లేక తూతూ మంత్రంగానే వారికి ఇష్టం వచ్చినప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారా అన్న అపోహలు లేకపోలేదు..స్పందించని జిల్లా ఆరోగ్యశాఖ అధికారిదేవరకొండ పట్టణంలో ఆర్ఎంపీల హవా కొనసాగుతుందన్న విషయంపై జిల్లా ఆరోగ్యశాఖ అధికారి గారికి చరవాణి ద్వారా సంప్రదించిన ఆయన స్పందించకపోవడం గమనార్హం. పలుమార్లు చరవాణి సమాచారం కోసం ఎన్నిసార్లు ప్రయత్నించిన వారు స్పందించలేదు.

# గువ్వలగుట్టలో అటవీశాఖ అధికారులపై గిరిజనులు దాడి

చందంపేట నవంబర్ 12 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లో పోడు భూముల సమస్య మరొకసారి అధికారుల పై దాడితో పోడు భూముల వ్యవహారం పై గిరిజనరైతులు అధికారులపై దాడి చేశారు. చందంపేట మండలం గువ్వల గుట్ట అటవీ ప్రాంతంలో అటవీ భూములకు చూచుకొని వచ్చి సాగు చేస్తున్నారన్న ప్రాథమిక సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ అధికారి నేతృత్వంలో గువ్వలగుట్ట ప్రాంతంలో అధికారుల బృందం అడవుల్లోకి వెళ్లారు. అటవీశాఖ అధికారులు భూమిని ఖాళీ చేయమని గిరిజన రైతులను కోరగా తమకు పోడుహక్కులు ఉన్నాయని ఆ భూమి తనని అటవీశాఖ అధికారులతో గిరిజనులు వాదించారు. ఈ క్రమంలో అటవీ శాఖ అధికారులకు గిరిజన రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో ఆ వాగ్వాదం కాస్త అదుపుతప్పి గిరిజనులు ఆవేశంతో కర్రలతో రాళ్లతో అటవీశాఖ అధికారులపై ఒక్కసారిగా దాడి చేయడంతో అటవీ శాఖ అధికారులు గాయపడ్డారు. ఈ దాడిలో దాదాపు 7 అధికారులు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. గాయపడిన వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు.గాయపడిన వారిలో మహమ్మద్ ఖాజా,మోహిత్ కృష్ణ, విష్ణు, సుమన్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ కుమార్, చంద్రయ్య లు గాయపడినట్టు సమాచారం. ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులపై దాడి చేసిన గిరిజన రైతులపై సమాచారం అందుకున్న చందంపేట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన అటవీశాఖ అధికారుల



ఫిర్యాదు మేరకు గిరిజనులపై కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై దర్యాప్తు ముమ్మరం చేశారు..

# బేటీబచావో బేటీ పఢావో కేంద్రప్రభుత్వ పథకం బాలబాలికలకు వజ్రాయుధం...

### ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

### జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలపై గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు, స్కూల్ లోని పిల్లలకు అవగాహన కల్పించారు. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై, బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యల గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాల బాలికలు మత్తు కి బానిస కావద్దని, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరగా



బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు. బేటీ బచావో భేటీ పఢావో కేంద్రప్రభుత్వ బాలబాలికలకు వజ్రాయుధం లాంటిదని అన్నారు. అనంతరం పాఠశాల గోడలపై బాల్య వివాహాల అవగాహన కు సంబంధించిన గోడ పత్రికను అతికించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఆశావర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, హెల్త్ వర్కర్స్, విఓఏలు, విఏఓలు, పంచాయితీ కార్యదర్శి తోట రాజేష్, రిపోర్టర్ అనుపురం లింబాద్రి గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ తాలుక లావణ్య, ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్, శ్రీలత, నీరజ, ముజాహిద్, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు

# 45 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ

### జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 10లక్షలతో భూపతి పూర్ గ్రామంలో 15 లక్షలతో, వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో, కట్కాపూర్ గ్రామంలో 10 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. శ్రీరామ్ నగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లో ఒక్కో గ్రామానికి కోటి రూపాయల పైగా నిధులు మంజూరు చేయటం జరిగింది. మండలం లో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేయటం జరిగింది..భూపతి పూర్ చెరువు బాగు చేసుకున్నాం. చెరువు బాగుంటే ఊరు బాగుంటుంది. భూపతి పూర్, కట్కాపూర్ గ్రామంలో ప్రజల కోరిక మేరకు బస్సు సౌకర్యానికి,నీటి కొరత పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తా అన్నారు. వరి ధాన్యం కొనుగోలు లో దళారులను ఆశ్రయించవద్దు..సన్న వడ్లు కు 500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. అధికారులు చొరవ తీసుకుని రైతులకు ఇబ్బంది కలగకుండా త్వరిత గతిన ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీఓ చిరంజీవి ఎంపీవో సుష్మ ఏఈ ప్రసాద్, పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, ముత్యం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, గన్నేరాజిరెడ్డి, మాజీ ఎంపీపీ సురేందర్ నాయక్, అచ్యుత రావు, ముకీద్ , మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, రాజమౌళి జక్కుల చంద్ర శేఖర్, రవి ముద్దసాని రాజమౌళి,




రమణ రావు, జాన గోపి, రాజేశం, అనుపురం శ్రీనివాస్, నర్సయ్య, శ్రీనివాస్, మాజీ పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మోహన్ రావు, రవి గౌడ్, రాజేందర్ రెడ్డి, రాజు, మహేష్, లక్ష్మణ్, మల్లేశం, రాజు, ఆంజనేయులు, అధికారులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో గోడలపై అందమైన టీఎల్ఎం స్వయంగా రాసిన ఉపాధ్యాయుడు

అచ్చంపేట నవంబర్ 12 వార్త మిర్రర్ :నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు మీసాల మల్లికార్జున్ దాసరపల్లి ప్రాథమిక పాఠశాలలో గోడలపై తానే స్వయంగా పెయింటింగ్స్ తో వివిధ రకాల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ రాస్తూ పాఠశాల గోడలను అందంగా తీర్చిదిద్దాడు విద్యార్థులకు నిత్యజీవితంలో పాఠాలలో ఉపయోగపడే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అను చాలా అందంగా డెకరేట్ చేస్తూ పాఠశాల గోడలన్నీ రాసి పలువురి ప్రశంసలు అందుకున్నారు.దాసరపల్లి ప్రాథమిక పాఠశాలనే కాకుండా పెనిమిళ్ళ ప్రాథమిక పాఠశాల ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలల లో కూడా తన స్వహస్తాలతో గోడలపై టిఎల్ఎంలో రాశాడు ప్రస్తుత కాలంలో ఆర్టిస్టులకు ఈ పని ఇవ్వడం ద్వారా వ్యయం ఎక్కువ అవుతున్నందున తనకు వచ్చిన ఈ చిన్న పాటి కళ ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తున్నానని మల్లికార్జున అన్నారు,ఈ విషయం పట్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంఈఓ చంద్రశేఖర్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అందరూ టీచర్ మల్లికార్జున్ ను అభినందించారు.



## బాల్య వివాహాలు, మహిళా సాధికారత, హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12 : బాల్య వివాహ రహిత జిల్లా కార్యక్రమంలో భాగంగా, జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం గ్రామస్తులకు, బాల్య వివాహాలు, మహిళా సాధికారత, సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ అశ్విని, స్పెషల్ ఆఫీసర్ రాఘవులు, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, మాజీ సర్పంచ్ ముద్దసాని రాజమౌళి, కారోబార్ లక్ష్మణ్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, అంగన్వాడి టీచర్లు నాగరత్న, రాధా సంధ్యారాణి, ఆశా కార్యకర్త గంగవ్వ, మహిళా సంఘాల సభ్యులు సుజాత, భాగ్యలక్ష్మి , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**అలియానాయక్ తాండాలో**

బాల్య వివాహ రహిత జిల్లా కార్యక్రమంలో భాగంగా, రాయికల్ మండలం అలియానాయక్ తాండా గ్రామంలో ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం గ్రామస్తులకు, బాల్య వివాహాలు, మహిళా సాధికారత మరియు సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్‌ల గురించి సమాచారం అందించారు.


# 8 కొత్త కోర్సులు సహా 11 కోర్సుల రూపకల్పనకు ఈఎంఆర్సీ ఒప్పందం




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 12... స్వయం పోర్టల్ వేదికగా ఎనిమిది కొత్త కోర్సులు సహా పదకొండు కోర్సుల రూపకల్పన కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్... ఈఎంఆర్సీ ఒప్పందం కుదుర్చుకుంది. ఆయా కోర్సుల్లో 50 చొప్పున పాఠ్యాంశాల రూపకల్పన కోసం ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం సమక్షంలో కోర్సు కోఆర్డినేటర్లు, ప్రొడ్యూసర్లు, డైరెక్టర్ ఈఎంఆర్సీ పి. రఘుపతి ఎంఓఏ పై సంతకం చేశారు. 2026 జనవరి, 2026 జూలై సెమిస్టర్లలో ఈ కోర్సులు స్వయం పోర్టల్ లో అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా ఈఎంఆర్సీలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన రెండు ఎడిట్ సూట్లు, పీసీఆర్ ను రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ఆచార్య లావణ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంఓఏ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్వయం ఆన్ లైన్ కోర్సుల వివరాలు పొందుపరిచిన క్యూఆర్ కోడ్ తో కూడిన పోస్టర్లను కోర్సు కోఆర్డినేటర్లతో కలిసి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ ఎడ్యుకేషన్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఈఎంఆర్సీ చేస్తున్న కృషిని కొనియాడారు. రానున్న కాలంలో విస్తృత ప్రచారం ద్వారా ఓయూ ఈఎమ్మార్సీ నుంచి వందకు మించి కోర్సుల రూపకల్పన జరగాలను ఆకాంక్షించారు. కేవలం కొన్ని ఫ్యాకల్టీలకే పరిమితం కాకుండా ఇంజినీరింగ్, సైన్స్, లా, మేనేజ్ మెంట్, కామర్స్ సహా అన్ని విభాగాల నుంచి మ్యాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సుల రూపకల్పన జరగాలని సూచించారు. ఇందుకోసం అధ్యాపకుల్లో విస్తృత అవగాహన కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయా కోర్సులకు సంబంధించిన ప్రోమోలను ఆవిష్కరించి శుభాకాంక్షలు



తెలిపారు.నిర్దేశిత సమయంలో యూజీసీ, సీఈసీ ఇచ్చిన కోర్సుల రూపకల్పన పూర్తి చేసిన ఈఎంఆర్సీ బృందాన్ని రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితెందర్ నాయక్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య కిషన్, జాయింట్ రిజిస్ట్రార్ నీరజ లు పాల్గొన్నారు. 2026 సంవత్సరానికి ఈఎంఆర్సీ నుంచి వెలువడుతున్న ఆన్లైన్ కోర్సుల వివరాల్లోకి వెళ్తే... తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం - ప్రొఫెసర్ కాశీం, కూచిపూడి విశారద - సూరి శ్రీవల్లి, జియో మార్ఫాలజీ - ప్రొఫెసర్ శ్రీనగేశ్, హ్యూమన జాగ్రఫీ - డాక్టర్ విగ్నేశ్వర్ మేక, కౌన్సిలింగ్ ఇన్ సోషల్ వర్క్ - డాక్టర్ కనకదుర్గ, పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్ - డాక్టర్ ఎ. శ్రీధర్ రాజ్, వాటర్ రిసోర్స్ అండ్ వాటర్ షెడ్ మేనేజ్ మెంట్ - డాక్టర్ హరీశ్ గుప్త, ఇండియన్ జాగ్రఫీ - ప్రొఫెసర్ శ్రీనగేష్, క్లైమేట్ ఛేంజ్ వల్నరబిలిటీ అండ్ అడాప్షన్ - డాక్టర్ అనుపమ దుబే, ఎకనామిక్ జాగ్రఫీ - డాక్టర్ అనురాధ, ప్రాచీన కాలం నుంచి మధ్యకాలం వరకు కవితా విశ్లేషణ డాక్టర్ రాజశ్రీ లు ఎంఓఏ పై సంతకాలు చేశారు.




## ఈవోడీబీ సంస్కరణల్లో తెలంగాణ టాప్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (ఈవోడీబీ) రీఫార్మ్స్-2024లో తెలంగాణ రాష్ట్రానికి 'టాప్ అచీవర్'గా గుర్తింపు దక్కింది. ఇందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఢిల్లీలో ఈ అవార్డును అందుకున్నారు. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం(డీపీఐఐటీ) రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను బలోపేతం చేసేందుకు బీఆర్‌ఏపీ-2024 7వ ఎడిషన్‌ను ఇటీవల ప్రారంభించింది. వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించడానికి విస్తృతమైన సంప్రదింపులు, వాటాదారుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన బీఆర్‌ఏపీ-2024 లో 434 రీఫార్మ్ పాయింట్లు ఉన్నాయి. ఇందులో కార్మిక చట్టాలు, భూ పరిపాలన, ఆస్తి రిజిస్ట్రేషన్, పెట్టుబడి-పర్యావరణ అనుమతుల వంటి అంశాలున్నాయి.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 336, నిఫ్టీ 120 పాయింట్లు వృద్ధి



ముంబై, నవంబర్ 11 : దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ప్రారంభంలో భారీగా నష్టపోయిన సూచీలకు మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో మదుపరులు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ఐటీ, సర్వీసెస్, టెలికాం రంగ షేర్లలో క్రయవిక్రయాలు జోరుగా సాగడం, అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం ఖరారు అయ్యే అవకాశాలుండటం కూడా సూచీల్లో జోష్ పెంచింది. ప్రారంభంలో 411 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 335.97 పాయింట్లు అందుకొని 83,871.32 పాయింట్ల వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ సైతం 120.60 పాయింట్లు అందుకొని 25,694.95 వద్ద నిలిచింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉగ్రదాడి నేపథ్యంలో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది..ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో ప్రారంభంలో తీవ్రంగా నష్టపోయిన సూచీలు చివర్లో గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో తిరిగి లాభాల్లోకి వచ్చాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఐటీ, వాహన, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు కదంతొక్కాయి. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎటర్నల్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మాస్యూటికల్స్, లార్సెన్ అండ్ టుబ్రో, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటర్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్ షేర్లు నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్ షేరు అత్యధికంగా 7 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది.

## బజాజ్ ఫిన్‌సర్వ్ లాభం రూ. 2,244 కోట్లు




డైవర్సిఫైడ్ ఎన్‌బీఎఫ్‌సీ దిగ్గజం బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై-సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 8 శాతం వృద్ధితో రూ. 2,244 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో రూ. 2,087 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 33,704 కోట్ల నుంచి రూ. 37,403 కోట్లకు ఎగసింది. వడ్డీ ఆదాయం రూ. 16,572 కోట్ల నుంచి రూ. 19,599 కోట్లకు బలపడింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 27,741 కోట్ల నుంచి రూ. 30,581 కోట్లకు పెరిగాయి. అనుబంధ సంస్థ జనరల్ ఇన్సూరెన్స్ లాభం 5 శాతం పుంజుకుని రూ. 517 కోట్లకు చేరగా.. అసెట్ మేనేజ్‌మెంట్ ఏయూఎం రూ. 28,814 కోట్లను తాకింది. స్పెండ్ మేనేజ్‌మెంట్ కంపెనీ జాగిల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025%-%26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జూలై%-%సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 79 శాతం జంప్‌చేసి రూ. 33 కోట్లను అధిగమించింది. మొత్తం ఆదాయం సైతం 42 శాతంపైగా ఎగసి రూ. 431 కోట్లను తాకింది. నిర్వహణ లాభం(ఇబిటా) 48% వృద్ధితో రూ. 44 కోట్లకు చేరింది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో కలసి రిటైల్ కార్డుల విభాగంలోకి ప్రవేశించినట్లు కంపెనీ వెల్లడించింది. జాగిల్ గ్లోబల్‌ప్లే ఫారెక్స్ కార్డ్‌తోపాటు జాగిల్ మాస్టర్ కార్డ్ ప్రిపెయిడ్ కార్డ్‌లను ప్రవేశపెట్టినట్లు తెలియజేసింది.